ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.11-09-2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయ రంగంలో అధిక దిగుబడి ఇచ్చే, కొత్త వంగడాలను అభివృద్ధి చేయడంలో భారత్, ఆఫ్రికా దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
2. భూకొనుగోళ్లలో సాదాబైనామా ఒప్పందాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర రెవెన్యూశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.
3. రాష్ట్రంలో యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ అనేక సార్లు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
4. అటవీ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అమరవీరులకు ఈ రోజు నివాళులు అర్పిస్తున్నారు.

-------------------------

**ఇండో - ఆఫ్రికస్ సీడ్ సమ్మిట్**

పంట దిగుబడి, స్థిరత్వం, దీర్ఘకాలిక ఆహార భద్రతను పెంపొందించేందుకు భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని విస్తరించేందుకు మూడు రోజుల పాటు నిర్వహించే ఇండో - ఆఫ్రికన్ విత్తన సదస్సు-2025 ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సదస్సును వ్యవసాయ రంగంపై ఆధారపడిన రెండు ఖండాలను కలపే వారధిగా మంత్రి తుమ్మల వర్ణించారు. భారత్, ఆఫ్రికా దేశాలకు వ్యవసాయ రంగమే ప్రధాన ఆదాయ వనరు అని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ

రంగంలో అధిక దిగుబడి ఇచ్చే, కొత్త వంగడాలను అభివృద్ధి చేయడంలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 13 వరకు కొనసాగుతుంది.

పీఎన్

**సాదాబైనామాల పరిష్కారం**

భూకొనుగోళ్లలో సాదాబైనామా ఒప్పందాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర రెవెన్యూశాఖ నిన్న నోటిఫికేషన్ జారీ చేసింది. 2020 అక్టోబరు 12 నుంచి అదే ఏడాది నవంబరు 10 వరకు వచ్చిన దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని తెలిపింది. భూ భారతి చట్టం సెక్షన్-6లోని సబ్ సెక్షన్-1 కింద సాదాబైనామా పత్రాలను క్రమబద్ధీకరించనున్నట్లు పేర్కొంది. 2024 జూన్ 2కి ముందు భూమి తమ సాగులోనే ఉన్నట్టు సాదాబైనామా పత్రం కలిగి ఉన్న, పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగా దరఖాస్తు చేసుకున్న చిన్న, సన్నకారు రైతులు క్రమబద్ధీకరణకు అర్హులని వివరించింది.

డెస్క్

**కరీంనగర్ – పొన్నం ప్రభాకర్**

రాష్ట్రంలో యూరియా కొరత అంశంలో కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ అనేక సార్లు విజ్ఞప్తి చేశారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో నల్ల రామయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్లాస్టిక్

వాడకాన్ని తగ్గించేందుకు అన్ని గ్రామాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని హోటళ్లలోనూ స్టీల్ సామగ్రి వాడాలని కోరారు.

**బైట్: మంత్రి పొన్నం ప్రభాకర్**

పిటిసి - కరీంనగర్

**జూపల్లి - నిర్మల్**

భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన అందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. నిన్న రాత్రి నిర్మల్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బాధితులకు తక్షణ పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పీటీసీ నిర్మల్**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్... మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా నల్లగొండలో నిర్మిస్తున్న ఈ పాఠశాలను ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు.

పీటీసీ, నల్లగొండ జిల్లా

## GST 2.0

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను – జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగిస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని స్టార్ హెల్త్ సంస్థ సీనియర్ మేనేజర్ నాళ్ల ఓం ప్రకాశ్ ఆకాశవాణితో జీఎస్టీపై తన అభిప్రాయాన్ని పంచుకుటూ..

బైట్: నాళ్ళ ఓం ప్రకాష్.. జిల్లా స్టార్ హెల్త్ సీనియర్ మేనేజర్

అలాగే వ్యాపారి రామకృష్ణారావు మాట్లాడుతూ..

**బైట్: రామకృష్ణారావు – బైట్**

పీటీసీ - మహబూబాబాద్

## BRSV

గ్రూప్ -1 పరీక్షను తిరిగి నిర్వహించాలని,జాబ్ కేలండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని అశోక్ నగర్ కేంద్ర గ్రాంధాలయం దగ్గర బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆందోళన చేపట్టింది. ఆందోళన చేస్తున్న బీ ఆర్ ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

పీఎన్

**<u>గ్రూప్ 1 - కేటీఆర్</u>**

గ్రూప్ – 1 పరీక్ష నిర్వహణలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హైకోర్టు ఆదేశించిన ప్రకారం గ్రూప్ – 1 పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

X

పీఎం గరీబ్ కల్యాణ్ యోజన

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం ద్వారా తమకు ఉచిత బియ్యం అందుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు సుంకరి మల్లేశం చెప్పారు.

**బైట్: సుంకరి మల్లేశం, లబ్ధిదారు**

**పి టి సి రాజన్న సిరిసిల్ల**

**అటవీ అమరవీరుల దినం**

అటవీ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నారు. అడవులు, వన్యప్రాణులను కాపాడేందుకు విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన అటవీ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వన్యప్రాణులు, అటవీ సంరక్షణ, ప్రకృతిని కాపాడినప్పుడే వారికి నిజమైన నివాళి అని అన్నారు. హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ జూపార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. జిల్లా అటవీ కార్యాలయం ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

**డెస్క్, ఆసిఫాబాద్**

**విషజ్వరాలు - మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. జిల్లాలో గడిచిన మూడు నెలల్లో 30 వేల మందికి పైగా జ్వరాలతో

బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నారు. మరోవైపు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం అయింది. ఈ నేపథ్యంలో విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా జిల్లాలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ హరిచంద్ర రెడ్డి వివరించారు.

**సౌండ్ బైట్....పింగళి హరిచంద్ర రెడ్డి మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్**

పిటీసీ, మంచిర్యాల జిల్లా

**భద్రకాళి ఆలయం**

హన్మకొండ జిల్లాలోని భద్రకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల వైభవంగా నిర్వహించాలని, భక్తుల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మాడ వీధుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను మాడ వీధుల గుండా అనుమతించాలని సూచించారు.

పిటిసి, వరంగల్

**వాతావరణం**

వచ్చే అయిదు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ రోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, నాగర్ కర్నూల్, కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వెల్లడించింది.

**పీఎస్**